# ఏ మేనేజర్ ఛాయిస్

రోజూలాగే టంచనుగా పదింటికి పది నిముషాల ముందే నా కేబిన్‌లో ఉన్నాను...
ప్యూన్ పోస్ట్ తెచ్చి టేబుల్‌పైన పెట్టాడు...

కవర్లన్నీ ఓపెన్ చేస్తుంటే మధ్యలో కనపడింది బ్రౌన్ కలర్‌లో వున్న ఆ కవర్ 'కాన్ఫిడెన్షియల్' అని అక్షరాలు కనపడగానే అర్థమయింది అది హెడ్ ఆఫీస్ నించి వచ్చిందని...

మిగతా కవర్లన్నీ ఓపెన్ చేసి ఏ సెక్షన్‌కి పోవలసినవి ఆ సెక్షన్‌కు పంపించేసాకా అప్పుడు ఓపెన్ చేసాడు ఆ కవర్... త్వరలో ఇక్కడ ప్రారంభిస్తున్న మా 'ఆల్ ఉమెన్స్ బ్రాంచ్'కి సంబంధించిన లెటర్ అది...

అయిదు సంవత్సరాల క్రితం మూడు బ్రాంచులతో ప్రారంభమైన చిట్‌ఫండ్ కంపెనీ మాది... చేసేది వ్యాపారమయినా నిబద్ధతత, క్రమశిక్షణతో పని చేస్తూ అనతి కాలంలోనే అందరి మెప్పు పొంది లాభాల బాటలో నడుస్తున్న మా కంపెనీకి ఇండియా మొత్తంలో అయిదొందలు పైగా బ్రాంచ్‌లు ఉన్నాయి...

మొన్న జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో, అన్ని మెట్రోపాలిటన్ సిటీల్లోనూ 'ఆల్ ఉమెన్స్ బ్రాంచ్'లు ప్రారంభించాలని నిర్ణయం జరిగింది... దానికి సంబంధించిందే ఆ లెటర్... ఈ సిటీలో ఉన్న మా బ్రాంచ్‌లు అన్నిటిలో పనిచేసే ఆడవాళ్ల రికార్డ్‌లన్నీ పరిశీలించాక, మా బ్రాంచ్‌లో పనిచేసే లేడీక్లర్క్ సుధారాణి... ఈ ఇద్దరిలో ఒకరికి ప్రమోషన్ ఇచ్చి, ఇక్కడికి ఆల్ ఉమెన్స్ బ్రాంచ్‌కి మేనేజర్‌గా పోస్ట్ చేయాలని నిర్ణయించింది మా పర్సనల్ డిపార్ట్‌మెంట్... ఇప్పుడు ఆ ఇద్దరిలో ఒకరిని ఆ పోస్ట్‌కి రికమెండ్ చెయ్యాల్సిన బాధ్యత నాపైన పడింది...

ఆ లెటర్‌లో ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో ముఖ్యమైన విషయం ఏమిటంటే, మేనేజర్ పోస్ట్ ఫైనాన్సియల్ మాటర్స్‌తో ముడిపడి ఉంటుంది కనుక పర్సనల్ డిసిప్లిన్, మంచి కారెక్టర్ ఉన్న అమ్మాయినే సెలెక్ట్ చేయమని...

☆☆☆

రాత్రి భోజనం చేసాక డాబాపైన తిరుగుతూ ఆలోచించాను...

సుధా, రాణి ఇద్దరూ మూడేళ్ల నించి తెలుసు నాకు ... వర్క్ విషయంలో ఎవరికీ వంకపెట్టడానికి లేదు ... అయితే ఎందుకో 'రాణి' అంటే మొదట నించీ సదభిప్రాయం లేదు నాకు...

ఆఫీస్‌లో అందరితో రాసుకు పూసుకు తిరుగుతుంది... పెద్దగా నవ్వుతూ అరుస్తూ ఉంటుందెప్పుడూ... ఎవరు పడితే వాళ్లతో కాంటీన్‌కి వెళ్తుంది... పైగా తన వేషధారణ... పల్చటి చీరలూ, అంతకన్నా పల్చని లోనెక్ జాకెట్‌లూ, లోపల తనే కలర్ బ్రా వేసుకుందో క్లియర్‌గా తెలుస్తుంది చూడగానే... తన పైట ఎప్పుడూ జారిపోతూనే ఉంటుంది... అలాంటప్పుడు అంతా తనకేసి ఆశగా ఎలా చూస్తారో నాకు తెలుసు... కావాలని తనలా ప్రవోకింగ్‌గా డ్రెస్ చేసుకుంటుందా...? అనిపిస్తుంది ఒకోసారి... నడక కూడా అంతే ... కవ్విస్తున్నట్లు ఊగుతూ నడుస్తుంది... సీట్లో కూర్చుని తను ముందుకు వంగి టైప్ చేస్తుంటే, భుజంపైన జాకెట్‌తో చీరని కలిపి పెట్టిన పిన్ దగ్గర్నించి పైట ముందుకు పడిపోతుంటే, టైప్ చేస్తున్న తన చేతుల కింద నించి కదులుతూ కనపడే ఎత్తైన భాగాల కేసి అంత ఆశగా చూడటం చాలాసార్లు చూసాను నేను... రెండు మూడు సార్లు మా ఆఫీస్ స్టాఫ్‌తో బయట స్కూటర్‌పై వెళుతూ కూడా కనపడింది.

రాణి ప్రవర్తనకి పూర్తిగా వ్యతిరేకం సుధ... ఎవరితోనూ

మాట్లాడకుండా తన పని తను చేసుకు పోతుంది... పిలిస్తే తప్ప ఎవరికేసి చూడదు అసలు... ఒంటినిండా బట్టలు కట్టుకుం టుంది చక్కగా... తనెప్పుడూ బయటే కాదు, కనీసం మా క్యాంటీన్‌లో కూడా కలిసి తిరగడం చూడలేదు నేను...

కిందనించి మా ఆవిడ పిలుపుతో ఈ లోకంలోకి వచ్చి కిందకి నడిచాను...

☆☆☆

ఆఫీస్‌కు వెళ్లగానే ఇంటర్‌కమ్‌లో మా అసిస్టెంట్ మేనేజర్‌కి చెప్పాను...

''ఓసారి రండి మీరు''

మరీ అయిదు నిమిషాలలో వచ్చాడాయన... ఏభై ఏళ్లు పైనుంటాయి ఆయనకి. వర్క్ విషయంలో చాలా సిన్సియర్... నేనిక్కడికొచ్చాకా ఈ మూడేళ్లలో ఏ ప్రాబ్లమ్ వచ్చినా ఆయన నాకు సహాయ పడ్డాడు... ఆఫీస్‌కి సంబంధించిన ముఖ్యమైన ఏ విషయంలోనైనా ఆయన సలహా తీసుకునే నేను ఈ విషయంలో కూడా అలాగే చేయ దలచుకున్నాను...

# పొరపాటు



విషయం చెప్పాక అన్నాను...

''మీకు తెలుసుగా ... నాకెందుకో మొదటినించీ రాణిపైన మంచి అభిప్రాయం లేదు... వర్క్ విషయంలో తనకి ఏ వంకా పెట్టలేం... కానీ హెడ్డాఫీసు వాళ్లు కారెక్టర్‌కి ప్రాముఖ్యత ఇయ్యమని క్లియర్‌గా చెప్పారు గైడ్‌లైన్స్‌లో... అందుకే సుధని రికమెండ్ చేద్దామనుకుంటున్నాను ... మీరేమంటారు..?''

''.......''

ఆయనేదో సంశయిస్తున్నట్టు గ్రహించి చెప్పాను...

''చెప్పండి ఫరవాలేదు.. మీ సలహా కోసమేగా పిలిచింది...''

''స్వతహాగా సాంప్రదాయ బద్ధంగా, కుదురుగా, పొందికగా ఉండే ఆడవాళ్లంటేనే మీకిష్టమని మీరు ఓసారి నాకు చెప్పారు... ఆడవాళ్ల అందరితో చనువుగా ఉండటం, మోడర్న్‌గా డ్రెస్ చేసుకుని తిరగడం మీకు నచ్చదు... అందుకే మీకు రాణిపైన ఓ రకం అభిప్రాయం స్థిరపడిపోయింది మొదటి నించీ... కానీ తను మీరనుకునేటంత చెడ్డ అమ్మాయి కాదేమో అనిపిస్తోంది... ఒకవేళ కారెక్టర్‌పరంగా తనూ సుధలాగే ఏ మచ్చా లేనిదయితే ఆమెకి అన్యాయం చేసినట్టవుతుంది మనం...''

నేను కాసేపేమీ మాట్లాడలేదు... తర్వాత నవ్వుతూ చెప్పాను...

''మీరన్నది నిజమే...''

ఆయన వెళ్లిపోయాక చాలాసేపు ఆలోచిస్తూ కూర్చున్నాను. ఆ తర్వాత ఓ నిర్ణయానికొస్తూ ఫ్యూన్‌ని పిలిచాను.

☆☆☆

ఓ స్టార్ హోటల్‌లో స్పెషల్ రూమ్‌లో ఉన్నాను నేను...

''టక్... టక్...''

తలుపు చప్పుడయింది...

నెమ్మదిగా అటు నడిచి డోర్ ఓపెన్ చెయ్యగానే... నా అనుమానం నిజమయింది.

''నమస్తే సార్...'' అంటున్న రాణితో, ''యస్... కమాన్...'' అంటూ లోపలకి ఆహ్వానించాను...

తను లోపలికి రాగానే డోర్ క్లోజ్ చేసి పరీక్షగా చూసాను తన కేసి....

అటు తిరిగి ఉంది తను... ఎప్పటిలాగే భుజంపైన పిన్ మీదుగా తన పైట అటు ముందుకు జారి ఉంది... చెమటకి తడిసి ఉన్న జాకెట్... భుజాల కింద రెండు వైపులా బయటకి పొంగి కనపడుతున్న భారీతనం... మెడకింద అర్ధచంద్రాకారంతో విశాలంగా ఓపెన్ అయి ఉన్న వీపు మెరుస్తోంది... పల్చటి జాకెట్ కింద భాగంలో టైట్‌గా అక్కడి శరీరాన్ని నొక్కి పెట్టినట్టు కనపడుతున్న బ్రా స్ట్రిప్స్, కింద నడుము దగ్గర మడత పడి ఉన్న మెత్తని శరీరంపై మెరుస్తున్న చిరుచెమటా, ఆ కింద విశాలంగా ఉన్న శరీరాన్ని రెండు భాగాలుగా విడదీస్తున్న వంపు...

ముందుకు పడి ఉన్న పైట వెనక్కి వేసుకుంటూ ఇటు తిరిగి నాకేసి

''కూర్చో..'' అన్నాను ఏమనాలో తెలీక...

''నేను.... నేను... మీతో మాట్లాడటానికి వచ్చాను సార్...'' కాస్త తడబడుతున్నా నిశ్చయంగా ధ్వనిస్తోంది తన గొంతు...

చెప్పమన్నట్టు చూసాను...

''నిన్న మీరు పంపించిన మెసేజ్ చూసి నేను షాక్ అయ్యాను ఓ రకంగా...''

నేనేం మాట్లాడలేదు... తను కంటిన్యూ చేసింది.

''నేనంటే ఇష్టం లేనట్టుగా ఉండే మీతో నాపైన ఇలాంటి కోరిక ఉన్నట్టు ఏమాత్రం ఊహించలేదు నేను''

''........''

''నా పద్ధతులు, ప్రవర్తనా... అందరితో చనువుగా మాట్లాడటం, తిరగటం, మోడర్న్‌గా డ్రెస్ చేసుకోటం మీకు నచ్చలేదని నాకు తెలుసు... అందుకే నేను విష్ చేసినా కనీసం తిరిగి విష్ కూడా చేయరు మీరు... మొదట్లో కొంచెం బాధపడినా తర్వాత అది పట్టించుకోటం మానేసాను నేను... అయితే నిన్న మీరు అలా కబురు పంపడం... అయ్ కాంట్ బిలీవిట్...''

''........''

''అందరితో సరదాగా నవ్వుతూ ఉంటూ జీవితాన్ని ఎంజాయ్ చేయాలన్నది నా ఫిలాసఫీ... అయితే నా ఫ్రెండ్లీ అప్రోచ్‌ని ఇంకోలా అర్థం చేసుకునే వాళ్లే తరచూ ఎదురుపడుతున్నారు నాకు.... రెండు నెలల క్రితం ఇలాగే ఓసారి షాపింగ్‌కి సాయం రమ్మని రిక్వెస్ట్ చేస్తే, మన క్యాషియర్‌తో బండిపైన వెళుతుంటే కొంచెం ఓవర్ చేస్తే అక్కడే రోడ్డుపైనే వార్నింగిచ్చాను... సినిమాకి రమ్మని పిలిచిన డిస్పాచ్ క్లర్క్ హాలులో మీద చెయ్యేస్తే అందరి ముందు చెంప పగలగొట్టాను... ఇలాంటి అనుభవం ఎదురైన ప్రతిసారీ అనుకుంటాను. నేను కూడా సుధలా బుద్ధిగా ఎవరితో ఏం మాట్లాడకుండా నా పని చేసుకు వెళ్లిపోవాలని... కానీ ఎంత ప్రయత్నించినా అలా రిజర్వ్‌డ్‌గా ఉండలేకపోతున్నాను... ఎవరితో ఎంత క్లోజ్‌గా ఉన్నా నా హద్దులు నాకు తెలుసు... ఓ లిమిట్ దాటి ఎవరితోను అడ్వాన్స్ అవను నేను ... ఎక్కువగా వాగుతూ నవ్వుతూ ఉండటం నా అలవాటు చిన్నప్పట్నించీ... అదే నా బలహీనత.. నా పాలిట శాపమేమో కూడా...''

రాణి కళ్లలో నీళ్లు తిరగటం గమనించి ఆశ్చర్యంగా చూస్తుండిపోయాను...

''కానీ... ఆఖరికి... గంభీరంగా, పెద్దరికంగా కనపడే మీరు కూడా...'' అంటూ ఆవేశంగా ఆపేసింది...

''....'' తల వంచుకుని నిలబడ్డాను నేను...

''..... ఆఫీస్‌లో నా పని నేను సక్రమంగా చేస్తాను... అందులో నాకెంతో తృప్తి... ప్రమోషన్ వస్తే నన్ను నేను ప్రూవ్ చేసుకోగలననే నమ్మకం వుంది... కానీ అందుకు నా 'వర్జినిటీ' ని కోల్పోవలసి వస్తే ఆ ప్రమోషన్ నాకక్ఖర్లేదు...''

విసురుగా బయటకి వెళ్లిపోయిన తన వెనకే చిన్న శబ్దంతో డోర్ మూసుకుంది.

తల పట్టుకు కూర్చున్నాను నేను...

అసలు... అంత విశృంఖలంగా... కనిపించే రాణిలో ఇంత ఉన్నతమైన వ్యక్తిత్వం ఉంటుందని ఏమాత్రం ఊహించలేదు నేను... అవతలవాళ్లని అంచనా వెయ్యటంలో నా నైపుణ్యం మీద నాకు తగని విశ్వాసం... మొదటిసారి ఆ నమ్మకం దెబ్బ తింది...

అయితే ఇప్పుడు అదికాదు నేనాలోచిస్తున్నది...

రాణి గురించి పూర్తిగా తెలిసాక ఈ సెలెక్షన్ నేనుకున్నంత తేలిక కాదని అర్థమైంది.

## తారల లేటెస్ట్ హాబీలు



జూహీ - కామిక్ బుక్స్ కలెక్టు చేయడం హాబీ అంటోంది. 'చిన్నప్పుడు స్టాంప్ కలెక్షన్ గానీ ఇప్పుడు నా దగ్గర మూడు కుక్క లున్నాయి లెండి' అంటోంది రవీనా. 'సి.డీ.లు కలెక్ట్ చేయడం నా హాబీ' అంటున్నాడు సంజయ్. అన్నట్టు రొమాంటిక్ కథల ప్రియురాలు కాజోల్ వద్ద మూడు వేల రొమాంటిక్ కథల పుస్తకాలు ఉన్నాయిట.

ఏం చేయాలో అర్థంకాక పిచ్చెక్కినట్టవుతోంది...

కాసేపు అలాగే కూర్చుని సిగరెట్ వెలిగిస్తూ పైకి లేచి బయటికి వెళ్లటానికి డోర్‌కేసి నడుస్తుండగా...

తలుపు కొట్టారు ఎవరో...

నిటారుగా అయ్యాను నేను...

రాణి... మనసు మార్చుకుందా? ఇందాకటిదంతా నటనేనా ...? 'అందుకు' ఒప్పుకుని వచ్చిందా...? నన్నీ ఇరకాటంలోంచి బయట పడేయటానికైనా అలా జరగాలని ఆశిస్తూ డోర్ ఓపెన్ చేయగానే...

ఒక్కసారిగా ఎవరో ఫెళ్లున మొహంపైన చరిచినట్టయింది...

అప్రయత్నంగా ఓ అడుగు వెనక్కేసాను...

ఎదురుగా... సుధ...

'రా...!' అని మాత్రం అనగలిగాను తడబడుతూ...

నవ్వుతూ లోపలకొచ్చి డోర్ క్లోజ్ చేసింది తనే...

నేనింకా ఆ షాక్‌లోంచి బయటకి రాలేదు... సుధ... ఇక్కడికి .. మైగాడ్... టెస్ట్ చేద్దామని క్యాజువల్‌గా రాణితో పాటు సుధకీ ప్యూన్‌తో అలా కబురు పంపానే కానీ నిజానికి తనెంత బాధపడి వుంటుందో అని ఫీల్ అయ్యాను ఆ తర్వాత...

''ఏం సార్... పిలిచి మౌనంగా ఉంటారే...'' అన్న తన మాటలతో ఈ లోకంలోకి వచ్చాను...

''ఆ ప్యూన్‌తో ఎందుకు కబురంపారు... డైరెక్ట్‌గా మీరే అడగొచ్చుగా.. ఇలాంటి విషయాలు మూడో కంటికి తెలియటం నా కిష్టముండదు.''

''...........''

''పోన్లెండి... ఇప్పటికయినా నాపైన 'ఆ' దృష్టి పడింది మీకు.. మీరు ఒక్కసారైనా నన్ను 'అందుకు' పిలవకపోవటం ఆశ్చర్యమనిపించింది నాకు... మీ క్యాబిన్‌కి డిక్టేషన్ కోసం వచ్చినపుడు కూడా ఏకాంతంలో మీరు చిలిపి పనులేమీ చెయ్యలేదు.., దాంతో నన్ను అపార్థం చేసుకున్నారేమో అనుకున్నాను... అలవాటైతే అందరూ 'అందుకు' రమ్మంటారని ఆఫీస్‌లో రిజర్వ్‌డ్‌గా పవిత్రత నటిస్తాను నేను.. పోన్లెండి... ఇప్పటికైనా ఈ ప్రమోషన్ అవకాశం రావటం ఇలా కలిసొచ్చింది మనకి...''

ఆవిడ మాటలంటుంటే ఆమె శరీరంపై చీర కిందకి జారింది ... కిందపడ్డ చీరని కాలితో దూరంగా తీస్తూ నా దగ్గరగా వచ్చి చూట్టూ చేతులేసి గట్టిగా హత్తుకుంది...

''శీలం... బుల్‌షిట్ అంటూ వచ్చిన అవకాశం వదులుకునే మూర్ఖురాలిని కాదు'' అంటూ నా చెయ్యి తనపైన వేసుకుంది...

అప్రయత్నంగా వెనక్కి జరిగాను... వింతగా చూసింది...

''రమ్మని పిలిచి సిగ్గుపడతారే... తిండి దగ్గరా, దీని దగ్గర మొహమాటపడితే ఏమవుతుందో తెలుసా...?''

ఆ తర్వాత తను అన్న మాటలు విని అసహ్యంతో తల దించుకుని... ఓ ఆడది అంత పబ్లిగ్గా మాట్లాడగలదని ఊహలో కూడా అనుకోలేదు నేను.

''సరే అయితే... మీరు అలా ఉండిపోతే నేనే అడ్వాన్స్ అవ్వాలి ... అంటూ బంధనాలు తెంచి జాకెట్ రెండు కొసలూ రెండు చేతులతో పట్టుకుని పైకెత్తి నెమ్మదిగా తన చేతుల మీంచి బయటకి తీసేసింది...

నల్లగా ఉన్నా బలంగా పొందిగ్గా ఉంది తన శరీరం.

''ఏంటి బాబూ... అన్నీ నేనే చేయాలా...?'' అంటూ గాఢంగా నా చేతులు పట్టుకుని తన వీపు మీదకి జరిపింది 'బ్రా' పైకి...

చటుక్కున వెనక్కి జరిగి చెప్పాను...

''సుధా.... నీ బట్టలు వేసుకో...''

నేనింత కోపంగా మాట్లాడగలనని నాకు తెలీదు...

అర్థం కానట్టు అయోమయంగా చూసింది తను...

''నేను... మీకు నచ్చలేదా...?''

## నా ఇల్లే నాకిష్టం

**అం**టోంది నునుపైన బొడ్డుతో బుగ్గలతో కవ్వించే సంఘవి. సినిమాల్లో చేరక ముందు సంఘవి అసలు పేరు కావ్య. తినడానికేదైనా సరే బావుండేదల్లా నా కిష్టమే అని చెప్పే సంఘవి గ్లామర్ పెంచుకునే దిశలో భాగంగా యోగా ప్రాక్టీస్ చేస్తోందిట. తనకి ఇష్టమైన క్రికెటర్ - సౌరవ్ గంగూలీ అట. (పాపం మ్యాచ్ ఫిక్సింగ్‌ల గొడవ తరువాత కూడా వాళ్ల మీద అభిమానం పోవడం లేదు! షాట్స్ కొట్టే వాళ్లంటే ఇష్టం కదా! అందుకని అయియుంటుంది లే!) అన్నట్లు సంఘవికి శ్రీదేవి అంటే పిచ్చి అభిమానం కూడా.



బయటికి నడుస్తూ డోర్ దగ్గర ఆగి చెప్పాను...

అవును... నువ్ నాకు నచ్చలేదు.

☆ ☆ ☆

**ఆ** మర్నాడు...

''ఈ విషయంలో మీ సలహా అడిగి ఉండకపోతే నేనసలు జీవితంలో సరిదిద్దుకోలేని పొరపాటు చేసేవాణ్ణి...'' అన్నాను మా అసిస్టెంట్ మేనేజర్‌తో... ఆల్ ఉమెన్స్ బ్రాంచ్ మేనేజర్‌గా నేను హెడ్డాఫీసుకి రికమెండ్ చేసిన అమ్మాయి పేరు రాసిన లెటర్ కవర్‌లో పెట్టి సీల్ చేస్తూ...